క్లుప్తంగా

నాగప్ప కట్టకు ప్రత్యేక పూజలు



నాగప్ప కట్ట వద్ద పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక దంపతులు

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని హెచ్‌బీఎస్ కాలనీలో పునర్నిర్మించిన నాగప్ప కట్ట వద్ద ఆదివారం విగ్రహాల పునఃప్రతిష్టాపన పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక, సీనియర్ నాయకుడు బుట్టా శివనీలకంఠ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కామర్తి నాగేషప్ప, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు శివ ప్రసాద్, వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, జిల్లా అధికార ప్రతినిధి సునీల్‌కుమార్, టౌన్‌బ్యాంక్ మాజీ చైర్మన్ బీఎస్ నాగరాజు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజారత్నం, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు లతారెడ్డి, నరసింహులు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు నివాళి

ఆదోని సెంట్రల్: పట్టణంలోని నెహ్రూమెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని జరుపుకున్నారు. ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ నాయుడు, రామయ్య, ప్రహ్లాద, ప్రసాద్, అనీల్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక



ఎం.వర్షిత

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని ఎంఎస్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్‌లో అత్యంత ప్రతిభ చాటిన విద్యార్థిని ఎం.హర్షిత స్కౌట్స్ అండ్ గైడ్ రిజర్వేషన్ కోటాలో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో ద్వితీయ కౌన్సిలింగ్‌లో సీటు సాధించింది. గతేడాది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్‌లో తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ పూర్తి చేసినట్లు పాఠశాల హెచ్‌ఎం కృష్ణమూర్తి, గైడ్ కెప్టెన్ సుజనకుమారి ఆదివారం తెలిపారు.

నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నందవరం : టీబీ డ్యాం ఎగువన వర్షాలు కురవడంతో దిగువ తుంగభద్ర నదికి వరద నీరు విడదల చేశారని, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్ఐ రవీంద్రరెడ్డి సూచించారు. ఆదివారం మండల పరిధిలోని గురజాల, నాగలదిన్నె తదితర గ్రామాల్లో నది ప్రవాహాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశాల మేరకు నది తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. టీబీ డ్యామ్ నుంచి దిగువకు 90 వేల క్యూసెక్కులు నీరు విడుదల చేశారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నదికి వరద నీరు తాకిడి ఎక్కువగా ఉండడంతో నదిలోకి జాలర్లు, పశువుల కాపర్లు, బట్టలు ఉతకడానికి మహిళలు వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు.

వధూవరులకు ఆశీర్వాదం



వధూవరులతో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ప్రదీప్‌రెడ్డి

పెద్దకడబూరు: మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ మండల నాయకుడు గజేంద్రరెడ్డి కుమార్తె రక్షిత, ప్రవీణ్ కుమార్‌రెడ్డిల వివాహ వేడుకకు వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ప్రదీప్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కోడుమూరు పట్టణంలోని ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన పెళ్లి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, బూత్ కమిటీ డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు రవిచంద్రరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు అండగా ఉంటాం

మంత్రాలయం రూరల్ : మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కురువ నాగరాజు(48) ఆదివారం బీపీ డౌన్ అయ్యి చనిపోయాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ప్రదీప్‌రెడ్డి సూగూరు గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులకు గానూ రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. అధైర్య పడొద్దు మా కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయనతో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

ఆదోని సెంట్రల్: ఏబీవీపీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోవిదరాజ్ దేశ రక్షణలో ప్రాణాలను త్యాగం చేసిన సైనికులకు నివాళులర్పించారు. ఉమా మహేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పథకాల పేరుతో చంద్రబాబు మోసం

- కూటమి ప్రభుత్వ మోసాలను ఇంటింటికీ వెళ్లి వివరిద్దాం
- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం
- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక
- 'బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ' క్యూర్ కోడ్ ఆవిష్కరణ



క్యూర్‌కోడ్‌ను ఆవిష్కరిస్తున్న బుట్టా రేణుక, పార్టీ నాయకులు



సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

నందవరం : సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక అన్నారు. ఆదివారం మండల కేంద్రం నందవరంలో మునిస్వామి సినిమా హాల్‌లో మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామంలో బుట్టా రేణుక దంపతులు మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు గావించారు. ఆమె మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే భయంగా ఉందని చెప్పడం 45 ఏళ్ల రాజకీయ వృద్ధుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి తగదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా సూపర్ సిక్స్ హామీలు ఇవ్వడం ప్రజలను మోసం చేమడమేనన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీలన్నీ మాట తప్పకుండా పార్టీలకు, కులమత, రాజకీయాలకు అతీతంగా, కరోనా కష్టకాలంలో కూడా అమలు చేశారని గుర్తు చేశారు.

రాష్ట్రాన్ని అమ్మేయాలనడం సిగ్గుచేటు..

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా చంద్రబాబు మోసం చేస్తున్నారని, ప్రతి మహిళకు నెలకు రూ.1,500, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణమని, ఆడబిడ్డ నిధి అని ఊదరగొట్టి.. నేడు ఆ పథకాలు అమలు చేస్తే రాష్ట్రాన్ని అమ్ముకోవాలని మంత్రి అచ్చంనాయుడు అన్నడం సిగ్గుచెట్టన్నారు. చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ అనుభవం ఎక్కడికి వెళ్లిందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, ఉద్యోగాలు వచ్చే వరకు భృతి ఇస్తామని మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఏటా రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పథకం అందజేస్తామని చెప్పినప్పటికీ నేటికీ అమలు చేయలేదని, ఆ పథకం అమలుపై పాలకుల్లో స్పష్టత లేదన్నారు. తల్లికి వందనం 20 లక్షల మందికి అని చెప్పి సగానికి పైగా కోతకోశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మోసాలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు.

సంక్షేమ పథకాల అమలు జగనన్నకే సాధ్యం

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మోసం చేస్తోందని, ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా రైతులు, ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమని రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షిరెడ్డి అన్నారు. విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను మాట తప్పకుండా, మడమ తిప్పకుండా ప్రతి హామీనీ నేరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రైతులకు రైతు భరోసా, ఉచిత పంటల బీమా, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు,పగటి పూట్ల వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్, సున్న వడ్డీ, మహిళలకు ఆసరా, చేయూత, అమ్మ ఒడి, నిరుద్యోగులకు 1.30 లక్షల ఉద్యోగాలు వంటి కల్పించారని గుర్తు చేశారు. కరోనా కష్టాలలో సంక్షేమ పథకాలను అమలు చేసిన రారాజు వైఎస్ జగనన్న ఒక్కడేనన్నారు.

బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతుల పొలాల్లో బోర్లు..

బుట్టా ఫౌండేషన్ ద్వారా మండలంలో బోరు బండిని ఏర్పాటు చేసి వ్యవసాయ భూముల్లో రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తామని బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ హామీ ఇచ్చారు. అలాగే కార్యకర్తలు భయపడొద్దని.. అండగా ఉంటామన్నారు. కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడితే లాయర్‌ను ఏర్పాటు చేశామని, అధైర్యపడొద్దని, అండగా ఉంటామన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ క్యూర్‌కోడ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి కేఆర్. లక్ష్మీకాంతరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి, నియోకవర్గ వ్యవసాయ అధ్యక్షుడు వెంకటేశ్వరెడ్డి, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, గ్రామ సర్పంచ్ తోట సావిత్రి, గోనెగండ్ల కన్వీనర్ కృష్ణారెడ్డి, నాగేశప్ప, నజీర్ అహమ్మద్, చాంద్‌బాషా, వెంకటేష్, విజయమోన్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, ఎల్లాగౌడ్, దత్తత్రేయగౌడ్, రమేశప్పగౌడ్, చాంద్‌తాత, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చైతన్యం తేవాలి

ఎమ్మిగనూరుటౌన్: ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి, వారిలో చైతన్యం తెచ్చేందుకు పార్టీ నాయకులు కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక సూచించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పట్టణంలోని పలు విభాగాల నాయకులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ పట్టణంలో పార్టీ అభ్యున్నతి, పార్టీ కార్యక్రమాలు చేపట్టాల్సి వుంటుందన్నారు. చంద్రబాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి వార్డులో నిర్వహించేందుకు చేపట్టాల్సిన ప్రక్రియ గురించి ఆమె పట్టణ పార్టీ నాయకులకు వివరించారు. ఇదే ప్రక్రియను మండలాల్లోనూ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని మండల నాయకులను కోరారు. పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా ఐక్యతతో పార్టీ శ్రేణులంతా కలిసి పనిచేయాలన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ, పార్టీ పట్టణ అధ్యక్షుడు కామర్తి నాగేషప్ప, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బోయబజారి, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, పార్టీజిల్లా అధికార ప్రతినిధి సునీల్‌కుమార్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఎంకే శివప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు కోటకొండ నరసింహులు, నాయకులు పాల్గొన్నారు.

పథకాలపై కూటమి ప్రభుత్వ కాలయాపన



చంద్రబాబు మోసాలను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డి

కోసిగి: కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ, పథకాలపై కాలయాపన చేస్తూ పరిపాలన సాగిస్తోందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చింతకుంట గ్రామంలో గ్రామ నాయకుడు ఈరన్న , వెంకటేష్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా క్యూఆర్ కోడ్‌ను అందజేస్తూ బాబు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ ప్రజల్లోకి వచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ప్రమాదంలో గాయపడిన తలారి అనుమంతుకు, పక్షపాతంలో మంచంలో ఉన్న తాయమ్మ అనే మహిళకు వైద్య సహాయం కోసం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఒక్కొక్కరికి రూ5వేలు చొప్పున అందజేశారు. ఆదివారం గ్రామానికి వచ్చిన వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డి వారిని పరామర్శించి నగదును అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెట్టన గౌడ, ఎంపీపీ ఈరన్న, బీసీ సెల్ నియోజవర్గ నాయకుడు నాడుగేని నాగరాజు, షంషుద్దీన్, రహీమ్, మహంతేష్ స్వామి, నాగేష్, సుల్తాన్, కట్టెల నరసింహులు, గ్రామ నాయకులు గొళ్ల చిన్న మునిస్వామి, జి.నరసయ్య, కోసిగయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


ధర్నాను విజయవంతం చేయండి

ఆదోని రూరల్: పెంచిన విద్యుత్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల బిగింపును నిరసిస్తూ ఆగస్టు 5న ఆదోని విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కల్లు బావిరాజు, సీపీఎం మండల కార్యదర్శి లింగన్న, పీడీఎస్‌యూ నాయకులు అఖండ, ఏపీ రైతుసంఘం నియోజకవర్గ కార్యదర్శి బసాపురం గోపాల్, మండల కార్యదర్శి మదిరి యల్లప్ప, ఖాదర్, లింగ, బాషా తదితరులు పిలుపునిచ్చారు. ఆదివారం వారు మండలంలోని మదిరె, ఆస్పరి, బసాపురం గ్రామాల్లో పర్యటించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్‌మీటర్ల బిగింపు, పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని ప్రజలకు కరపత్రాలను పంచి అవగాహన కల్పించారు.

ఆర్టీసీ స్థలాలు ప్రైవేట్‌కు అప్పగించొద్దు

ఎమ్మిగనూరుటౌన్: ఆర్టీసీ సంస్థకు చెందిన స్థలాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం తగదని ఏపీ టీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ముస్తక్‌అహమ్మద్, రీజినల్ సహాయ కార్యదర్శి సురేష్‌బాబు అన్నారు. రెండో రోజైన ఆదివారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ విజయవాడలోని గవర్నర్ పేట–1వ డిపో, పాత బస్టాండ్ స్థలాన్ని ప్రైవేట్ సంస్థకు షాపింగ్ మాల్ కొరకు ప్రభుత్వం ప్రతిపాదన చేయడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపం



రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకులు

ఆదోని రూరల్: ఆదోనిలో నెట్టేకల్ క్రాస్ అంజనేయ స్వామి విగ్రహం వద్ద నుంచి ఆలూరు రోడ్డు వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పనుల్లో నాణ్యత పూర్తిగా లోపించిందని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశులు, పి.ఎస్.రాధాకృష్ణ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం వారు బైపాస్ రోడ్డు పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ నేషనల్ హైవే అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు ఎవరూ లేకుండానే పనులు జరుగుతున్నాయన్నారు. రూ.150 కోట్ల నిధులతో జరుగుతున్న పనుల పర్యవేక్షణ చాలా లోపంగా ఉందన్నారు. రోడ్డు నిర్మాణంలో కంకర, తారు సరైన మోతాదులో వాడడంలేదని, తారు మొత్తం లేచిపోయి కంకర తేలే పరిస్థితి ఉందన్నారు. జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా సీనియర్ నాయకులు రామాంజనేయులు, పార్టీ పట్టణ నాయకులు తిప్పన్న, వీరారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.



గురువులతో పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

ఆదోని సెంట్రల్: ఆదోని పట్టణంలోని నెహ్రూమెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. 2005–2006 విద్యా సంవత్సరానికి చెందిన శ్రీమన్నాయణ, విజయలక్ష్మి, జయరామ్, అంజి, చింతలముని, శాంతకుమార్, తాయన్నతో పాటు మరికొంత విద్యార్థులు కలుసుకున్నారు. 20 సంవత్సరాలు తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఒకరి యోగక్షేమాలను ఒకరు తెలుసుకొన్నారు. అనంతరం తమకు విద్యా బుద్ధులను నేర్పిన గురువులు జయమ్మ, రామకృష్ణ శర్మ, బాబుసాహెబ్, వసుంధర దేవి, రామయ్య, అనిల్ కుమార్, ప్రహ్లాద్, కల్యాణి, పద్మ, సుధాకర్ బాబు, ప్రసాద్, జాన్ విక్టర్ రాజులను సన్మానించారు.

ఉరుకుంద క్షేత్రం.. భక్తజన సంద్రం



పూజలందుకుంటున్న ఈరన్నస్వామి



క్యూలైన్‌లో భక్తుల రద్దీ

కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా మొదటి సోమవారం స్వామి వారిని దర్శించుకోవడానికి ఆదివారం నుంచే భక్తుల రద్దీ కొనసాగింది. మన రాష్ట్రం నుంచేకాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది. భక్తులు ఆలయ పరిసరాలలో ప్రత్యేక వంటకాలను వండి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు తెల్లవారు జామున 4గంటలకు సుప్రభాతసేవ, మహామంగళ హారతి, ఆకుపూజ, బిందుసేవ, పంచామృతాభిషేకం తదితర ప్రత్యేక పూజల అనంతరం భక్తులను దర్శనానికి వదిలారు. స్వామి వారి దర్శనం కోసం అధిక సమయం పట్టింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు అతిశీఘ్ర దర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం, శీఘ్రదర్శనం ఏర్పాటు చేయడంతో స్వామి దర్శన కార్యక్రమం సాఫీగా సాగిపోయింది. శ్రావణ మాసం మొత్తం ఇలాంటి దర్శన ఏర్పాట్లు ఉంటాయని డిప్యూటీ కమీషనర్ విజయరాజు తెలిపారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్లు, పరిసర ప్రాంతాలు పర్యటించి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ కౌతాళం సీఐ అశోక్‌కుమార్ గట్టి పోలీసు బందబస్తు ఏర్పాటు చేశారు.

ఆలయ అభివృద్ధికి రూ.1.38 లక్షల విరాళం



దాతకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేస్తున్న దృశ్యం

జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరుకుంద గ్రామంలో వెలసిన ఈరన్న స్వామి దేవాలయం వద్ద జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం భక్తులు విరివిగా విరాళాలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు.

బళ్లారి వాస్తవ్యులైన కృష్ణచైతన్య రూ.1,38,123 నగదు రూపంలో అందజేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు తెలిపారు. దాతలకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలను చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలను, పూలమాల, స్వామి వారి శేష వస్త్రాలు, లడ్డులను, బాండును, ఫొటోను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఇన్స్‌పెక్టర్ వీరేష్ పర్యవేక్షకుడు వెంకటేశ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం లేక చదువులకు దూరం

పెద్దకడబూరు : బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఏఐఎస్ఎఫ్ ఎమ్మిగనూరు తాలూకా కార్యదర్శి విష్ణు, ఏఐవైఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు జాఫర్ పటేల్ అన్నారు. ఆదివారం ఎమ్మిగనూరులోని బస్సు డిపోలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ యల్లప్పను కలసి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ పెద్దకడబూరు మండలం పరిధిలోని కల్లుకుంట గ్రామానికి ఎమ్మిగనూరు నుంచి వచ్చే బస్సు సుమారుగా 2నెలల నుంచి రావడం లేదన్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో చాలామంది విద్యార్థినీ, విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని, తల్లిదండ్రులు చిన్నతనంలోనే వారిని పెళ్లిళ్లు చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరిగేందుకు ఇదోక కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించి ఎమ్మిగనూరు డిపో నుంచి పెద్దకడబూరు మండలానికి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకుడు ఇస్మాయిల్ ఉన్నారు.

అందరి సహకారంతోనే బ్యాంకు అభివృద్ధి

ఆదోనిఅర్బన్: పట్టణంలోని ప్రియదర్శిని అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారుల సహకారంతో అభివృద్ధిలో ముందుకు వెళ్తోందని బ్యాంకు చైర్మన్ బి.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బ్యాంకు డైరెక్టర్లు, సిబ్బంది, ఖాతాదారులతో కలిసి 28వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని బ్యాంకు కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వార్షిక నివేదికను చదివి వినిపించారు. 31–03–2025 సంవత్సరానికి గానూ మూలధనం రూ.1.78 కోట్లు, డిపాజిట్లు రూ.56.20 కోట్లు, అడ్వాన్సులు (రుణాలు) రూ.33.17 కోట్లు, నికర లాభం రూ.76.12 లక్షలు, నికర ఎన్‌పీఏ జీరోగా ఉందన్నారు. సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లు లక్ష్మణరావు, వైస్ చైర్మన్ జి.పి.దర్శన్ లాల్, డైరెక్టర్‌లు దీపక్, దశరథరామిరెడ్డి, సీఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీపీఐ

ఎమ్మిగనూరుటౌన్: పేదల సమస్యల పరిష్కారంకై సీపీఐ పాలకులపై పోరాటాలు చేస్తూ అండగా నిలబడుతోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రంగన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 9, 10, 11 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలకు జిల్లాలోని నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, భాస్కర్ యాదవ్, పట్టణ నాయకులు బజారి, దాదావలి, వీరేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రారంభోత్సవం





నూతనంగా నిర్మించిన ఆలయం, స్వామి వారిని దర్శించుకుంటున్న వై. సీతారామిరెడ్డి

కోసిగి: మండల పరిధిలోని శ్రీ ఆంజనేయ స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం కనుల పండువగా జరిగింది. మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఆదివారం వేకువ జామున నుంచి రాయచూర్‌కు చెందిన వేద పండితుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభం, గోపుర కలశ స్థాపన శాస్త్రోక్తంగా నిర్వహించి ప్రతిష్టాపన చేపట్టారు. అంతకు ముందుగా గ్రామంలో ప్రతి ఇంటి నుంచి ఆడపడచుకులు కలశాలతో, మేళతాళాలు, డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయం చెంతకు చేరుకున్నారు. గ్రామంలో స్వామి వారి ఆలయం 30 ఏళ్లుగా పునాదులకు నిలిచిపోయింది. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని దేవదాయ శాఖ నుంచి సీజీఎఫ్ గ్రాంటు రూ.32లక్షలు మంజూరు చేయించారు. ఆ నిధులతో ఆలయ నిర్మాణం పూర్తి చేయించగా.. ఆదివారం ప్రారంభోత్సవం జరగడంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తరుపున వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు , టీటీడీ పాలక మండల సభ్యులు వై. సీతారామిరెడ్డి , వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వామి వారికి ఫల,పుష్పాలు అందజేసి పూజలు చేసుకున్నారు. అలాగే ఆర్లబండ అంబాభవాని ఆలయ పీఠాధిపతులు శ్రీ మఠ్రిస్వామి, హచ్చోళి తాతలు హాజరయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెట్టన గౌడ, గ్రామ నాయకుడు నరసింహులు గౌడ, ఆలయ కమిటీ పెద్దలు నర్సారెడ్డి, హనుమప్ప, యంకప్ప, అయ్యప్ప, సిద్ధప్ప, యల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన పోరాటం



ఎరువులను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి భీమారెడ్డి

మంత్రాలయం: రైతులకు సకాలంలో ఎరువులను పంపిణీ చేయకపోతే ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం అవుతామని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జి భీమారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని 52బసాపురం గ్రామంలో వ్యవసాయాధికారులతో కలసి యూరియాను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆర్‌బీకేల ద్వారా ప్రతి రైతుకు ఇంటి వద్దకే ఎరువులు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్‌బీకేలను నిర్వీర్యం చేసి, సొసైటీల ద్వారా ఎరువులను పంపిణీ చేయడంతో రైతులకు సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి రైతుకు ఎరువులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుత్ కార్మిక సమస్యలపై 'చలో విజయవాడ'

ఎమ్మిగనూరుటౌన్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికై యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యునియన్ ఆధ్వర్యంలో ఆగస్టు 7వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ మండల అధ్యక్ష,కార్యదర్శులు గోవిందు, రాముడు, యూనియన్ జిల్లా కార్యదర్శి భీమేష్ తెలిపారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో చలో విజయవాడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆందోళన కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జావిద్‌మియా, దాదా, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వికసించిన బ్రహ్మకమలం



ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని బ్రహ్మకుమారి విశ్వ విద్యాలయం ఆవరణలో బ్రహ్మకమలాలు వికసించాయి. బ్రహ్మ ముహుర్తము నందు 13 బ్రహ్మకమల పుష్పాలు వికసించినట్లు బ్రహ్మకుమారి సంస్థ సంచాలకులు బీకే విజయలక్ష్మి ఆదివారం తెలిపారు. దీంతో బ్రహ్మకుమారిలు అనందం వ్యక్తం చేశారు.